క్లుప్తంగా

రేపు ప్రభుత్వ విప్ పర్యటన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యటించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం వద్ద, అంగడి వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభిస్తారన్నారు. అదేవిధంగా కొరటికల్‌లో శివాలయంలో ధర్వాజ ప్రతిష్ఠాపన, పోతిరెడ్డిపల్లిలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

యాదగిరిగుట్ట రూరల్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె. నవీన్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ చీర శ్రీశైలం అధ్యక్షతన జరగనున్న సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలి


మాట్లాడుతున్న మంగ ప్రవీణ్

భువనగిరి: నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు విక్రయిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ డిమాండ్ చేశారు. పుస్తకాలు విక్రయిస్తున్న భువనగిరి పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు వచ్చి పుస్తకాలు ఉన్న గదిని సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ మధు, కార్యదర్శి పాండాల శరత్, పట్టణ ఉపాధ్యక్షుడు కార్తీక్, ఎండీ అసద్, అబ్దుల్, కౌసిక్, జలీల్, ఫిరోజ్, ప్రసాద్, తేజ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని పెద్దకొండూర్ గ్రామంలోని సాయియాదాద్రి వృద్ధాశ్రమంలో మంగళవారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మొబైల్ మెడికేర్ యూనిట్‌లో భాగంగా పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ చల్లా జయశ్రీ, రెడ్‌క్రాస్ వైస్ ప్రెసిడెంట్ దిడ్డి బాలాజీ, ప్రతినిధులు ఉపేందర్‌రావు, స్పందన, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు తూముకు మరమ్మతులు చేపట్టాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నూనెగూడెం గ్రామస్తులు

గుండాల : మండలంలోని నూనెగూడెం పెద్దచెరువు తూముకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ పలువురు రైతులు మంగళవారం తహసీల్దార్ జలకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత కొంత కాలంగా తూము లీకేజీ ఉండడంతో చెరువులో నీరు వృథా పోతుందన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో రైతులు మద్దెపురం రాజు, ఆలేటి మల్లారెడ్డి, తూనం రమేష్, గన్న మాధవరెడ్డి, చిటుకలయ్య, రాంరెడ్డి, రాఘవరెడ్డి, రాములు, ఎల్లయ్య, అనిల్‌రెడ్డి, సోమయ్య, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

అడ్డగూడూరు : అర్చక సంఘం మండల కమిటీ సమావేశాన్ని మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌర అధ్యక్షుడిగా కాటూరి వెంకటాచార్యులు, గౌరవ సలహాదారులుగా పి. సీతారామశర్మ, అధ్యక్షుడిగా వల్లంభట్ల శ్రీనివాస్ శర్మ, ఉపాధ్యక్షుడిగా వల్లంభట్ల మధుసూదన్ శర్మ, కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్‌చార్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కాశీ లక్ష్మణ్‌శర్మ, కాశీ వెంకటేశ్వర, సాంభయ్య శర్మ, సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎం.రమేష్‌శర్మ, రవీందర్ శర్మ, వేణు శర్మ, శ్రీకాంత్ చార్యులు పాల్గొన్నారు.

బైపాస్ మీదుగా ఆర్టీసీ బస్సులు

- జిల్లా కేంద్రానికి వెళ్లకుండానే హైదరాబాద్‌కు వెళ్తున్న బస్సులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఆత్మకూరు(ఎం): భువనగిరి మీదుగా హైదరాబాద్‌కు వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సులు జిల్లా కేంద్రానికి రాకుండానే వెళ్లకుండానే బైపాస్ మీదుగా వెళ్తున్నాయి. దీంతో అడ్డగూడూరు, మోత్కూరు, గుండాల, ఆత్మకూరు(ఎం), మోటకొండూరు మండలాలకు చెందిన ప్రయాణికులు జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. తొర్రూరు, సూర్యాపేట, మమహబూబాబాద్, హైదరాబాద్–2, యాదగిరిగుట్ట డిపోలకు చెందిన 79 బస్సులు రోజు మోత్కూరు, ఆత్మకూరు(ఎం) మండలాలు, మోటకొండూరు మండలం కొండాపురం, ముత్తిరెడ్డిగూడెం, కాటెపల్లి మీదుగా హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇందులో యాదగిరిగుట్ట డిపోకు చెందిన 10ఆర్డినరీ, 4 ఎక్స్‌ప్రెస్‌లు, సూర్యాపేట డిపోకు చెందిన రెండ్ ఎక్స్‌ప్రెస్‌లు, హైదరాబాద్–2 డిపోకు చెందిన ఏడు ఆర్డినరీ, మహహబూబాబాద్ డిపోకు చెందిన రెండు ఎక్స్‌ప్రెస్‌లతో ప్రయాణికులకు సేవలు అందిస్తుండగా


బైపాస్ బోర్డుతో వెళ్తున్న తొర్రూరు డిపో బస్సు

ఇందులో కొన్ని బస్సులు జిల్లా కేంద్రానికి వెళ్లకుండానే హైదరాబాద్‌కు వెళ్తున్నాయి. తొర్రూరు డిపో 38 ఎక్స్‌ప్రెస్‌లను హైదరాబాద్ నడిపిసుండగా ఇందులో 7 ఎక్స్‌ప్రెస్ బస్సులతో పాటు 9 డీలక్స్, 6 లగ్జరీ బస్సులను భువనగిరి లోపలికి రాకుండానే రాయిగిరి నుంచి బైపాస్ మార్గం గుండానే హైదరాబాద్‌కు నడుపుతుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతాల నుంచి వ్యక్తిగత పనుల మీద కలెక్టరేట్ కార్యాలయాలకు వెళుతుంటారు. మోత్కూరు నుంచి ఆత్మకూరు(ఎం) మీదుగా బయలు దేరిన ప్రతి ఆర్టీసీ బస్సు జిల్లా కేంద్రం మీదుగా పోయే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

జిల్లా కేంద్రం మీదుగా నడిపించాలి


రాయిగిరి నుంచి బైపాస్ మీదుగా హైదరాబాద్‌కు బస్సులు వెళుతుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. భువనగిరికి వెళ్లాల్సిన వారు భువనగిరి బస్సుల కోసం చాల సేపు నిరీక్షించాల్సి వస్తుంది. ప్రతి బస్సు జిల్లా కేంద్రం మీదుగా నడిపించాలి.

– ఎలిమినేటి మురళీ కృష్ణ, ఆత్మకూరు(ఎం)

ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు


జిల్లా కేంద్రానికి పోయే బస్సుల సంఖ్య తగ్గుతుంది. ఎక్కువగా బైపాస్ మార్గం ఎంచుకుంటున్నారు. చాల మంది ప్రయాణికులు భువనగిరికి. కలెక్టరేట్ కార్యాలయానికి పోయొ వారు ఉంటారు. ప్రతి ఆర్టీసీ బస్సు భువనగిరికి పోవాలి.

– ఉప్పల ముత్యాలు. కూరెళ్ల

అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర చిహ్నం రూపొందించాలి


వినతిపత్రం అందజేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

రామన్నపేట : అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర చిహ్నం రూపొందించాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బందెల అశోక్ మహారాజ్ కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం సూపరింటిండెంట్ గాలయ్యకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర చిహ్నంపై ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన పండుగ సాయన్న, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, సమ్మక్క సారలమ్మలను రాష్ట్ర చిహ్నంలో ఉండేలా చూడాలన్నార. ఈ కార్యక్రమంలో నాయకులు నకిరేకంటి నరేందర్ మహారాజ్, జినుక గోవర్ధన్, నకిరేకంటి స్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనలో విఫలం


నిరుద్యోగులతో మాట్లాడుతున్న గడ్డం వెంకటేష్

బొమ్మలరామారం : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం విఫలమైందని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో మంగళవారం నిర్వహించిన యువజన సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి సంవత్సరం 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించడంతోనే యువత తగిన గుణపాఠం చెప్పారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా జాప్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ర్యాకల శ్రీశైలం,మమత, అఖిల, పప్పి, సరిత, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కాలువల మరమ్మతులు చేపట్టాలి


కాలువను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

బొమ్మలరామారం : మండలంలోని సాగునీటి కాలువల మరమ్మతులు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు డిమాండ్ చేశారు. మండలంలోని మర్యాల గ్రామంలోని ఈదుల చెరువు కాలువ, మైలారం కత్వను మంగళవారం పలువురు సీపీఎం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు సాగునీటి కాలువలకు ఏళ్లుగా మరమ్మతులు చేపట్టకపోవడంతో కాలువలు అధ్వానంగా తయారయ్యాయన్నారు. కాలువల మరమ్మత్తుల కోసం ఆయా గ్రామాల రైతులు, మత్స్య కార్మికులు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోతుందన్నారు. ఇప్పటైనా సాగునీటి కాలువలకు మరమ్మతులు చేపట్టకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, ముద్దం మధు,దేశెట్టి సత్యనారయణ, ప్యారారం మల్లేష్, మంద రాజు, కృష్ణ,బండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం


పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు దంపతులు, భక్తులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసత్యదేవ సహిత శ్రీఅయ్యప్పస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం మూలమూర్తులకు పంచామృత అభిషేకాలు, హోమం నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు–సంధ్య దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు కాంశెట్టి భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం,కౌన్సిలర్లు కాంశెట్టి శైలజ, పోలోజు శ్రీధర్‌బాబు, బండమీది మల్లేష్, భాస్కర్‌గుప్తా, బొబ్బిళ్ల మురళి, ఉబ్బు వెంకటయ్య, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, బొడిగె బాలకృష్ణ, తాడూరి పరమేష్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, సుర్వి నర్సింహ్మగౌడ్, ఊడుగు రమేష్, అంతటి రాము, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, సుక్క సుదర్శన్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, తిరందాసు జగన్నాథ్, గుర్రం వెంకటేశ్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, లింగాచారి, మదుచారి, నర్సింహ, అయ్యాడపు అజిత, వనం మమత, పోలోజు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా అర్బన్ బ్యాంకు ఎన్నికల ప్రచారం


ప్రచారం చేస్తున్న వెంకట బాలసుబ్రహ్మణ్యం


ప్రచారం నిర్వహిస్తున్న సూరెపల్లి రమేశ్

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికలు ఈ నెల 21న జరుగనున్న నేపథ్యంలో అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. చైర్మన్ పదవికి పోటీపడుతున్న అభ్యర్థులు కర్నాటి వెంకటబాలసుబ్రహ్మణ్యం, సూరెపల్లి రమేశ్, తడక రమేశ్‌లు మంగళవారం కరపత్రాలు పంపిణీ చేసి ఓటు అభ్యర్థించారు. కర్నాటి వెంకటబాలసుబ్రమణ్యం తమ ప్యానెల్ అభ్యర్థులైన ఏలే సుధాకర్, కుడికాల బలరాం, చిక్క కృష్ణ, పిల్లల మర్రి నరేందర్, రాపోలు జ్ఞానేశ్వర్, గుండు కావ్య, పోవానపు శ్రీనివాస్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. సూరెపల్లి రమేశ్, నోముల రఘు ఇతర నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. తడక రమేశ్ తన ప్యానెల్ అభ్యర్థులు ఏలే హరిశంకర్, కొంగరి వెంకటేశ్, భారత రాజేంద్రప్రసాద్, రాపోలు వేణు, విడెం జయప్రకాశ్, కడవేరు కవిత, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్లస్వామితో కలిసి ప్రచారం నిర్వహించారు.

కుల జనగణన చేపట్టాలి


మాట్లాడుతున్న నూనె వెంకటస్వామి

భువనగిరి : కుల జనగణన చేపట్టాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకుడు పర్వతాలు, ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో 20 బీసీ సంఘాలతో జరిగిన భువనగిరి బీఎల్ఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వే రిపోర్టులో ఉన్న కుల గణన వివరాలను బహిర్గతం చేయాలన్నారు. కరోనా కారణంగా వాయిదా వేసిన కుల గణనను వెంటనే చేపట్టాలన్నారు. దేశంతో పాటు రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మోదీ రాందేవ్ యాదవ్, ఎర్ర జాన్సన్, శ్రీనివాస్‌గౌడ్, రాకేష్, యాదయ్య, శ్రీనివాస్, సంతోష్, అనంద్, సత్తయ్య, జంగయ్య పాల్గొన్నారు.

బహిరంగ క్షమాపణ చెప్పాలి

భువనగిరి : కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తరుణ్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. హిందువుల మనోభావాలు కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడాన్ని ఖండించారు. సమావేశంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, మంగునర్సింహ, రమేష్,శివశంకర్,నవీన్, రాజు, సంతోష్, నరేష్ పాల్గొన్నారు.

నీట్ అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలి

మోత్కూరు : నీట్ అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ఫలితాల విడుదల రోజే విడుదల చేయడం వెనుక ఉన్న కారణాలపై అనుమానాలున్నాయన్నారు. నీట్‌ను తి రి గి నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మొగిలిపాక గ్రామస్తులు

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామస్తులు మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామిడి సత్తిరెడ్డి, ముద్దసాని రఘుపతి రెడ్డి, పబ్బు ఎల్లయ్య, రచ్చ యాదగిరి, యాస నిషకర్ రెడ్డి, అంజిరెడ్డి, అశోక్ రెడ్డి, నర్సింహ రెడ్డి, నర్సింహ, ముత్యాలు, పాపయ్య పాల్గొన్నారు.

గోవులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

భువనగిరి : గోవులపై ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శివసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎవరు మాట్లాడిన ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. వెంటనే ఎమ్మెల్యేను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దామోదర్,నవీన్, అంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి


రామన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బాలమణి


మోత్కూరు : సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ డీఎంహెచ్ఓ, ఎంపీడీఓ

రామన్నపేట : పిల్లలలో నులిపురుగులను నివారించేందుకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని ఎంపీపీ పూస బాలమణిబాలనర్సయ్య అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ నిర్వహణపై మంగళవారం మండల కేంద్రంలో టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. పిల్లల శారీరక ఎదుగుదలను అడ్డుకునే నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు దోహద పడతాయన్నారు. సమావేశంలో వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, మండల వైద్యాధికారి అశ్వినికుమార్ ఎంపీటీసీ బడుగు రమేష్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఓ వెంకన్న, హెచ్ఈఓ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ దినోత్సవంపై అవగాహన

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద , ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి మాట్లా డుతూ ప్రతి ఇంటిలో చెత్తా, చెదారం లేకుండా శుభ్రంగా ఉండేవిధంగా.. వాడిన టైర్లలో కొబ్బరి బోండాలలో, పాడైన కూలర్లలో, పగిలిన కుండలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ హేమంత్‌కుమార్, డాక్టర్ అమరావతి, సీహెచ్ఓ, పీహెచ్ఎన్, సూపర్‌వైజర్లు పలువురు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత


రామన్నపేట : నగదు అందజేస్తున్న సంరక్షణ యూత్ సభ్యులు

రామన్నపేట : మండలకేంద్రంలో ఇటీవల మృతి చెందిన గౌరిగె మహేష్ కుటుంబాన్ని మంగళవారం సంరక్షణ యూత్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా రూ. 10వేల ఆర్థిక సాయన్ని అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మోటె గణేష్, ఈతాపుల క్రాంతికుమార్, మిర్యాల మల్లేశం, మోటె రమేష్, బండ గణేష్, మోటె మహేష్, బీరమల్లు, బెడిదె శేఖర్, గౌరిగె గణేష్, కాటం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని ఐదు దోనాల తండాకు చెందిన ముగ్గురు అనాథ పిల్లలకు మన్నే నర్సిరెడ్డి రూ.5వేలు, మన్నే రవీందర్‌రెడ్డి రూ.2500ల చొప్పున సమకూర్చిన ఆర్థికసాయాన్ని మంగళవారం తహసీల్దార్ కృష్ణ అందజేశారు. కార్యక్రమంలో నర్సిరెడ్డి, చంద్రారెడ్డి, రవీందర్‌రెడ్డి, సులోచనరెడ్డి, ప్రమోద్‌రెడ్డి తదితరలున్నారు.

వైభవంగా గిరిప్రదక్షిణ


అనాజీపురంలో ఓబులేశ్వర ఆలయ గిరిప్రదక్షిణలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజీపురం గ్రామ ఓబులేశ్వర ఆలయం, నమాత్‌పల్లి గ్రామంలోని పూర్ణగిరి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయాల్లో స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం గిరి ప్రదక్షిణ నిర్వహించారు. కార్యక్రమంలో బత్తిని రాములు, సిరికొండ శ్రీనివాస్, సిరికొండ్ అశోక్, పిట్టల శ్రీశైలం, సామల శ్రీశైలం, రాచమల్ల విజయ్ కుమార్, పాక జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం మహిళా సాధికారతపై జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, లింగ వివక్షత, గృహ హింస చట్టం గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిత జిల్లా కోఆర్డినేటర్ హర్ష, మనీషా, నిఖిత, అంగన్వాడీ టీచర్లు శోభారాణి, అమల, రహీమున్నీసా పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దీక్షను జయప్రదం చేయాలి

భువనగిరి : ఈ నెల 19న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టనున్న శాంతియుత దీక్షను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సూర్యనారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ విడుదల చేయాలన్నారు.

డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎంపీటీసీ

రాజాపేట : మండలంలోని రేణికుంట గ్రామంలో రూ.2లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను మంగళవారం ఎంపీటీసీ బొడ్డుల మౌనిక నగేష్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాగ్యమ్మ నర్సిరెడ్డి, నాయకులు వీరయ్య, బూర్గు నర్సిరెడ్డి, కోరె కృష్ణ, నర్సయ్య, కొక్కొండ సిద్దులు, రాములు పాల్గొన్నారు.

గవ్వల అయిలయ్యకు నివాళి

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గవ్వల అయిలయ్య సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గవ్వల అయిలయ్య మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సందర్శించి మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండీ ఖలీల్, మాజీ జెడ్పీటీసీలు గడ్డమీది పాండరి, రామకృష్ణారెడ్డి, ఎంపీపీ తాండ్ర అమరావతి, నాయకులు ముద్దల శ్రీనివాస్, రాములు, ఎంపీటీసీ పొన్నగాని మహేష్, రామచంద్రయ్య, రాజు, ఎం.అయిలయ్య, రమేష్, తోటకూరి భిక్షం, శోభన్‌బాబు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మునుగోడు: మండలంలోని కొరటికల్ గ్రామ వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లపై మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. కొరటికల్ వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వారిని పట్టుకునేందుకు నిఘా పెట్టగా మంగళవారం అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టుబడ్డాయని, వాటిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ట్రాక్టర్లతోపాటు, యజమానులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఇన్‌చార్జ్‌ల పాలనతో సరి

- వివిధ శాఖలకు ఇన్‌చార్జ్ అధికారులే దిక్కు
- పూర్తిస్థాయి అధికారులు లేకపోవడంతో గాడితప్పుతున్న పాలన
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పూర్తిస్థాయి అధికారులు లేకపోవడంతో ఇన్‌చార్జ్ అధికారులతోనే ఆయా శాఖల్లో పాలన నడుస్తోంది. దీంతో ఆయా కార్యాలయాల్లో ప నులు జరగక ప్రజలు అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా ఆయా శాఖల్లో అభివృద్ధి కుంటుపడుతోంది. మండలంలోని ముఖ్య శాఖల్లో పనిచేస్తున్న అధికారులంతా ఇన్‌చార్జిలే కావడంతో కిందిస్థాయి సిబ్బందిపై అధికారుల పర్యవేక్షణ లోపిస్తోంది.

అధికారులంతా ఇన్‌చార్జ్‌లే..

ప్రధాన శాఖలైనటువంటి విద్యా, వ్యవసాయం, రెవెన్యూ శాఖలకు ఇన్‌చార్జ్‌లే అధికారులే దిక్కయ్యారు. మండల విద్యాశాఖకు గుండాల ఎంఈఓగా ఉన్న ఎం. శ్రీధర్ ఇన్‌చార్జ్ ఎంఈఓగా కొనసాగుతున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండీ నిరంజన్‌ను ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా నియమించారు. తహసీల్దార్ రవికుమార్ సెలవుపై వెళ్లడంతో గుండాల తహసీల్దార్ జాలకుమారిని ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా నియమించారు. వ్యవసాయ శాఖ అధికారి ఎన్. శిల్ప సస్పెండ్ కావడంతో మోటకొండూరు మండల ఏఓ ఎస్. సుజాతను ఏఓగా నియమించారు. ప్రధాన శాఖలకు పూర్తి స్థాయిలో అధికారులు లేక పోవడంతో ఆయా కార్యాలయాల్లో సకాలంలో జరగాల్సిన పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో రైతులు, విద్యార్థులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో కీలకమైన అన్ని విభాగాలకు ఇన్‌చార్జ్‌లే దిక్కుకావడంతో పాలన కుంటుపడుతోంది. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


తహసీల్దార్ లేక ఖాళీగా ఉన్న కుర్చీ

పనుల్లో జాప్యం జరుగుతోంది


మండలానికి ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఉండడంతో ఇబ్బందులు పడుతున్నాం. తహసీల్దార్ ఎప్పుడు వస్తారో కూడా తెలియని పరిస్థితి ఉంది. సకాలంలో జరగాల్సిన పనుల్లో కూడా తీవ్ర జాప్యం జరుగుతోంది. పూర్తిస్థాయి తహసీల్దార్‌ను నియమించాలని కోరుతున్నాం.

– నాతి రాజు, ఆత్మకూరు(ఎం)

ఇబ్బందులు పడుతున్నాం


ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమై సాగు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఏఓ లేకపోవడంతో సరైన సూచనలు అందక ఇబ్బందులు పడుతునానంం. ఏఈఓల సూచనలతోనే సరిపెట్టుకోవాల్సిన పర్థితి నెలకొంది.

– యాస ఇంద్రారెడ్డి, ఆత్మకూరు(ఎం)

ఎంఈఓను నియమించాలి


మండలానికి పూర్తి స్థాయి ఎంఈఓ లేక పోవడంతో విద్యా శాఖపై పర్యవేక్షణ కరువైంది. ప్రస్తుతం ఉన్న ఎంఈఓ అయిదు మండలాలకు ఎంఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. మండలంలో సీనియర్ ప్రధానోపాధ్యాయుడిని గుర్తించి ఎంఈఓగా నియమించాలని కోరుతున్నాం.

– డి. వెంకన్న, యూటీఎఫ్ జిల్లా నాయకుడు